మత సామరస్యానికి ప్రతీక రంజాన్ పండుగ...

: 21వ డివిజన్ అధ్యక్షులు ఎండీ జహంగీర్

కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 11,(వుదయం ప్రతినిధి),రంజాన్ పండుగ సందర్భంగా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 21వ డివిజన్ పరిధిలోని శ్రీ సాయి నగర్ ఈద్గా వద్ద కార్పొరేషన్ ముస్లిం మైనార్టీ అసోసియేషన్ ఆధ్వర్యంలో సామూహిక ప్రార్థనలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా 21వ డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు ఎండీ జహంగీర్ కార్పొరేషన్ ముస్లిం మైనార్టీ నాయకులు, ముస్లిం సోదరులతో కలిసి ఈద్-ఉల్-ఫితర్ కి నమాజ్ (ప్రత్యేక ప్రార్థనలు) నిర్వహించారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మత సామరస్యానికి ప్రతీక రంజాన్ పండుగ అని నియోజకవర్గం ప్రజలందరిని అల్లా చల్లగా చూడాలని, సుఖ సంతోషాలతో ఉండాలని వేడుకున్నానన్నారు.

ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ కో ఆప్షన్ సభ్యులు సలీం, సయ్యద్ షకీల్, నబి బాయ్, ఎండీ సలీం, జుబేర్, అక్బర్, సకీర్, మండల్ ముస్లిం మైనార్టీ అధ్యక్షులు, సభ్యులు, నాయకులు, మత పెద్దలు, కార్పొరేషన్ ముస్లిం సోదరులు సాయి నగర్ కాలనీ ముస్లిం సోదరులు, తదితరులు పాల్గొన్నారు.

భారతీయ జనతా పార్టీ పార్లమెంటరీ సన్నాహక సమావేశం.

వివిధ మండలాల నుండి భారతీయ జనతా పార్టీలో అత్యధిక స్థాయిలో చేరికలు.

నల్లబెల్లి మండలం లో అత్యధిక స్థాయిలో చేరికలు.

నర్సంపేట నియోజకవర్గం నల్లబెల్లి, దుగ్గొండి, ఖానాపూర్ మండలం లలో మండల అధ్యక్షులు బొద్దిరెడ్డి ప్రతాపరెడ్డి, నేదురి రాజేందర్ ల ఆధ్వర్యంలో జరిగిన మహబూబాబాద్ పార్లమెంట్ సన్నహక సమావేశానికి ముఖ్యఅతిదులుగా భారతీయ జనతా పార్టీ మహబూబాద్ పార్లమెంట్ అభ్యర్థి ప్రొఫెసర్ అజ్మీర సీతారాం నాయక్ పార్లమెంటరీ ప్రభారీ నూకల వెంకటనారాయణ రెడ్డి, నియోజకవర్గ నాయకులు డాక్టర్ గోగుల రాణా ప్రతాపరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు కంభంపాటి పుల్లారావులు పాల్గొన్నారు.

ఈ సమావేశాన్ని ఉద్దేశించి ముఖ్య అతిథి సీతారాం నాయక్

మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ దేశంలోనే అవినీతి రహిత పాలన అందిస్తున్న ఏకైక ప్రభుత్వం నరేంద్ర మోడీ ప్రభుత్వం. దేశ ప్రజలందరూ మరోసారి బీజేపీ అధికారంలోకి రావాలని మోడీని ప్రధాని కావాలని ప్రజల అభిలాషకు అనుకూలంగా మహబూబాబాద్ పార్లమెంట్ స్థానం భారతీయ జనతా పార్టీ అభ్యర్థి ఐనా నాకు కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో నన్ను గెలిపించాలని వేడుకున్నారు.

పార్లమెంటరీ ప్రభారీ వెంకటనారాయణ రెడ్డి మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీకి దేశంలో రాబోయే 400 స్థానాలలో మహబూబాద్ స్థానాన్ని నిలబెట్టాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

నియోజకవర్గ నాయకులు డాక్టర్ రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ మహబూబాద్ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలలో నర్సంపేట నుండి అత్యధిక మెజార్టీని అందిస్తామని ప్రతి కార్యకర్త కష్టపడి పార్టీ అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరినారు. డాక్టర్ పుల్లారావు మాట్లాడుతూ సీతారం నాయక్ ను మనం అత్యధిక మెజార్టీ తో గేలిపెంచుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నల్లబెల్లి మండల ఇంచార్జ్ మల్యాల వినయ్ కుమార్ గుప్తా, నర్సంపేట ఇన్చార్జి గుడిపుడి రాధాకృష్ణ, పార్లమెంటుకు కన్వీనర్ కట్ల రామచంద్రారెడ్డి, మహబూబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి సతీష్, నెక్కొండ మండల ఇంచార్జ్ ఆంజనేయులు, బీజేవైఎం పట్టణ ఉపాధ్యక్షులు కోమాండ్ల సప్తగిరి రెడ్డి, విగ్నేష్ గౌడ్ బీజేవైఎం నాయకులు కొమ్మిసా విగ్నేష్ గౌడ్ మండల నాయకులు ప్రధాన కార్యదర్శులు, బూత్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జ్యోతిబాపూలే జయంతి వేడుకలు

హైదరాబాద్,ఏప్రిల్ 11(వుదయం ప్రతినిధి): మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిభాపూలే గురుకుల పాఠశాలలో జ్యోతిరావు పూలే 198వ జయంతిని పాఠశాల ప్రధానాచార్యులు మోతే రాజ్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జ్యోతిబాపూలే చిత్రపటానికి ప్రధానాచార్యులు మోతె రాజ్ కుమార్ పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రధానాచార్యులు మాట్లాడుతూ మహనీయుల సేవలను మరువకూడదని వారు చూపిన మార్గంలో సాగాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు,పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

విద్య యొక్క విశిష్టతను తెలియజేసిన జ్యోతి భా పూలే

-పట్టణంలో ఘనంగా జ్యోతి భా పూలే జయంతి ఉత్సవాలు

రామకృష్ణాపూర్, ఏప్రిల్ 11(వుదయం ప్రతినిధి)రామకృష్ణాపూర్ పట్టణంలోని స్థానిక రాజీవ్ చౌక్ వద్ద మహనీయులు మహాత్మ జ్యోతి భా పూలే 197 జయంతిని కాంగ్రెస్ నాయకులు గురువారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా చెన్నూర్ శాసన సభ్యులు డా: వివేక్ వెంకటస్వామి రాజీవ్ చౌక్ వద్ద ఏర్పాటు చేసిన ఆయన చిత్ర పటానికి పూలమల వేసి నివాళలర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జ్యోతిబాపూలే అతని భార్య సావిత్రిబాయి పూలే భారతదేశంలో మహిళల విద్యకు కృషి చేశారని తెలియజేశారు. విద్య యొక్క విశిష్టతను సమర్థించిన మొట్టమొదటి సంస్కర్త ఆయనే అని కొనియాడారు.అలాగే కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ నాయకులు పూలే చిత్రపటానికి పూల మాలలు వేసి జయంతి ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

రంజాన్ ఈద్ ముబారక్ తెలిపిన ఎమ్మెల్యే కసిరెడ్డి

కల్వకుర్తి ఏప్రిల్ 11 వ న్ దయం ప్రతినిధ్ని) నియోజకవర్గపు పరిధిలోని ఆయా మండలాల్లో నిర్వహించిన ముస్లింల పవిత్ర రంజాన్ వేడుకల్లో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పాల్గొని ముస్లిం సోదరులను కలిసి ఈద్ ముబారక్ తెలిపారు వెల్దండ మండలం కేంద్రంలో కాంగ్రెస్ మైనార్టీ నాయకులు రషీద్, లింగారెడ్డిపల్లి గ్రామంలో అలీ బాయ్ గృహాలలో నిర్వహించిన తేనీటి విందులో పాల్గొని శు భాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా మైనార్టీ నాయకులు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు భూపతిరెడ్డి,, పర్వత్ రెడ్డి, మోతిలాల్ నాయక్ బచ్చు రామకృష్ణ,, సంజీవ యాదవ్, వెంకట గౌడ్,, జంగయ్య యాదవ్ లను శాలువాలతో ఘనంగా సన్మానించారు వేడుకల్లో పుల్లయ్య, కృష్ణ ముదిరాజ్, ఎర్ర శీను ముదిరాజ్, కాడు రామ్ నాయక్, మైనార్టీ నాయకులు రహమాన్, హలీం, రహీం తోపాటు పలువురు ముస్లిం నాయకులు పాల్గొన్నారు

ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు

తెలియజేసిన కొమిరెడ్డి లింగారెడ్డి

కోరుట్ల ఏప్రిల్ 11 (వుదయం ప్రతినిధి) రంజాన్ పండుగ పర్వదినాన్ని పురస్కరించుకుని మెట్పల్లి పట్టణ వెంకట్రావుపేట 12వ వార్డు ఈద్గా వద్ద ముస్లిం సోదరులకు రంజాన్ శు భాకాంక్షలు తెలియజేసిన కొమ్మిరెడ్డి లింగారెడ్డి ఈ కార్యక్రమంలో కొమిరెడ్డి లింగారెడ్డి తో పాటు పలువురు మైనార్టీ సోదరులు తదితరులు పాల్గొన్నారు

మహాత్మ జ్యోతిబాపూలే జయంతి వేడుకలు...

జ్యోతిబాపూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన జువ్వాడి కృష్ణారావు

కోరుట్ల ఏప్రిల్ 11 (వుదయం ప్రతినిధి) సంఘసంస్కర్త సామాజిక తత్వవేత్త ఉద్యమకారుడు మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను మెట్పల్లి పట్టణంలో నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు అనంతరం జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన దీన జన బాంధవుడు అని మహిళా విద్యాభివృద్ధికి మార్గదర్శి సమసమాజ స్థాపనలో భావితరాలకు నిత్య స్ఫూర్తి ప్రదాతగా నిల్చాడన్నారు సమాజంలో కులవరవైన వివక్షను అన్యాయాలను రూపుమాపడానికి తన జీవితాన్ని ధారపోషణ మహాత్ముడు అని కొనియాడారు ఆయన ఆలోచనలను ఆశలను స్ఫూర్తిగా తీసుకొని యువత ముందుకు సాగాలని కోరారు ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు తో పాటు మెట్పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జెట్టి లింగం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంజిరెడ్డి కోరుట్ల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు కొమిరెడ్డి లింగారెడ్డి కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్త తదితరులు పాల్గొన్నారు

మైనార్టీ సోదరులకు రంజాన్ పర్వదిన శు భాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే సంజయ్

కోరుట్ల ఏప్రిల్ 11 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణంలో రంజాన్ పర్వదినం సందర్భంగా పలు ఈద్గా వద్ద మైనార్టీ సోదరులను కలిసి రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేసిన కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ఈ కార్యక్రమంలో కోరుట్ల పట్టణ భారత రాష్ట్ర సమితి పార్టీ అధ్యక్షులు అన్నం అనిల్ మండల పార్టీ అధ్యక్షులు దారిశెట్టి రాజేష్ కౌన్సిలర్ జిందం లక్ష్మీనారాయణ భారత రాష్ట్ర సమితి పార్టీ వివిధ హోదాల నాయకులు మైనార్టీ సోదరులు తదితరులు పాల్గొన్నారు

ప్రకాష్ ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించిన కొమిరెడ్డి లింగారెడ్డి

కోరుట్ల ఏప్రిల్ 11 (వుదయం ప్రతినిధి) కోరుట్ల నియోజకవర్గ కోఆర్డినేటర్ గా నియమితులైన పెద్దెల్లి ప్రకాష్ ని మెట్పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపి బీసీ ఓటర్ల పై దృష్టి సారించాలనీ రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి జీవన్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సూచించాలని కోరిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొమిరెడ్డి లింగారెడ్డి ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బండలింగాపూర్ మాజీ ఉపసర్పంచ్ గంగోని బాలయ్య మాజీ ఎంపీటీసీ బైరి సాయన్న మేడిపల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులు బద్దం రాజారెడ్డి మాజీ పట్టణ అధ్యక్షులు ఖమ్మం రాజు మండల కాంగ్రెస్ నాయకులు చెన్నూరు శివకుమార్ మైనార్టీ నాయకులు సలీం తదితరులు పాల్గొన్నారు

మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు...

జగిత్యాల ఏప్రిల్ 11 (వుదయం ప్రతినిధి) మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా రాయికల్ పట్టణంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో మహాత్మా జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసే నివాళులు అర్పించిన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జగిత్యాల నియోజకవర్గం ఇంచార్జ్ డాక్టర్ భోగ శ్రావణి ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంఘసంస్కర్త సమకాలిన సామాజిక రుగ్మతలు కులవివక్ష పితృస్వామ్య భావజాలానికి వ్యతిరేకంగా పోరాటం చేసి బాలికల విద్య స్త్రీ హక్కులు వితంతు పునర్వివాహానికి కృషి చేసిన బలహీనవర్గాల సామాజిక న్యాయం కోసం సాధికారికకు తపించిన సాంఘిక విప్లవకారుడు మహాత్మ జ్యోతిరావు గోవిందరావు పూలే వారి భార్య సావిత్రిబాయి పూలే భారత దేశంలో మహిళా విద్యకు మార్గదర్శకులు మహిళలకు తక్కువ కుల ప్రజలకు విద్యను అందించే ప్రయత్నాలకు ప్రసిద్ధి చెందారు బాలికల కోసం మొదటి పాఠశాలను 1848లో పూణేలో ప్రారంభించారు వారు వితంతువుల కోసం ఒక గృహాన్ని కూడా స్థాపించారు భారతదేశ బాలికల కోసం ఒక పాఠశాల ప్రారంభించిన మొట్టమొదటి స్థానిక భారతీయులలో ఈ జంట ఉన్నారు

విద్యా యొక్క విశ్వకరణను సమర్థించిన మొదటి సంస్కర్త కూడా ఆయనే ఈ సందర్భంగా వారికి నివాళులు అర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో రైకల్ మండల బిజెపి అధ్యక్షులు అన్నవేని వేణు జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు సురతాని భాగ్యలక్ష్మి జిల్లా మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి సాంబారి కళావతి పట్టణ ప్రధాన కార్యదర్శి బోడుగం శ్రీకాంత్ రెడ్డి పేస్ చైర్మన్ ముత్యంరెడ్డి, కడార్ల శ్రీనివాస్ సామల సతీష్ బన్న సంజివ్ సింగని సతీష్ మల్లారెడ్డి పటేల్ రామన్న తోకల శంకర్ శ్రీ గద్ద సుమన్ అందే శంకర్ రామకృష్ణ బిజెపి వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

ఖుతుబ్ సోదరులకు శుభాకాంక్షలు తెలిపిన సుజిత్ రావు

కోరుట్ల ఏప్రిల్ 11 (వుదయం ప్రతినిధి) రంజాన్ పండుగ సందర్భంగా టీపీసిసి డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు మర్కజి ఇంతజామీ కమిటీ మిల్లత్ - ఏ- ఇస్లామియా అధ్యక్షులు మహ్మద్ ఖుతుబోద్దిన్ పాషా పాత్రికేయులు మహ్మద్ అజీమ్ లకు శుభాకాంక్షలు తెలిపారు గురువారం ఖుతుబోద్దిన్ నివాసానికి వెళ్లి పండగ సంబరాలలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

కరాటే తో ఆత్మ విశ్వాసం ఆత్మ స్థైర్యం పెంపొందుతాయి...

కరాటే బెల్ట్ లు అండ్ సర్టిఫికెట్ ల ప్రధానోత్సవంలో ఆల్ఫోర్స్ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ వి నరేందర్ రెడ్డి

జగిత్యాల ఏప్రిల్ 11 (వుదయం ప్రతినిధి) జగిత్యాల జిల్లా మల్యాల ఎక్స్ రోడ్ లోని ఆల్ఫోర్స్ (ఎన్ ఎస్ వి) స్కూల్ లో ఒకినావా మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో గురువారం ఈ విద్యా సంవత్సరం కరాటే లో శిక్షణ పొందిన విద్యార్థిని విద్యార్థులకు కలర్ బెల్ట్ అప్ గ్రేడింగ్ టెస్ట్ సర్టిఫికెట్స్ ల ప్రధానోత్సవ కార్యక్రమం నిర్వహించగా ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆల్ఫోర్స్ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ వి నరేందర్ రెడ్డి హాజరయ్యారు ఈ సందర్భంగా డాక్టర్ వి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ కరాటే అనేది అతి ప్రాచీనమైన యుద్ధ విద్య అని అన్ని యుద్ధ విద్యలకు కరాటే మాతృ కళ అన్నారు అలాగే కరాటే నేర్చుకొని అందులో సాధించే ఎస్ జి ఎఫ్ ఐ సర్టిఫికెట్స్ ద్వారా భవిష్యత్తులో ఉన్నత విద్య ఉన్నతమైన ఉద్యోగాలు స్పోర్ట్స్ రిజర్వేషన్ కోటాలో సాధించడానికి అవకాశం ఉంటుందని విద్యార్థులకు ఈ సందర్భంగా తెలియజేశారు అంతేకాకుండా విద్యార్థిని విద్యార్థులకు కరాటే లోని మెలకువలు వాటిని సాధించే ప్రక్రియలలో క్రమశిక్షణ అలాగే సమాజంలో జరిగే విపత్కర పరిస్థితులను ఎలా ఎదుర్కోవాలో ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు వివరించారు మల్యాల ఆల్ఫోర్స్ బ్రాంచ్ కి చెందిన విద్యార్థులు జిల్లా స్థాయి రాష్ట్ర స్థాయి జాతీయ స్థాయి కరాటే పోటీల్లో పాల్గొనటమే కాకుండా పథకాలు సాధించటం అభినందనీయమన్నారు అలాగే అంతర్జాతీయ స్థాయిలో రానించాలన్నారు ఈకార్యక్రమానికి చీఫ్ ఎగ్జామినర్ గా తెలంగాణ రాష్ట్ర కరాటే అసోసియేషన్ చైర్మన్ ఒకినావా మార్షల్ ఆర్ట్స్ అకాడమీ డిప్యూటీ గ్రాండ్ మాస్టర్ కె వసంత్ కుమార్ హాజరై పిల్లల యొక్క శక్తి సామర్థ్యాలు ప్రతిభా పాటవాలను పరీక్షించి అందులో ఉత్తమ ప్రతిభాపాటవాలు అత్యంత నైపుణ్యం కనబర్చిన పిల్లలకి బెల్టులు సర్టిఫికెట్లు అందజేశారు ఈకార్యక్రమంలో ఆల్ఫోర్స్ స్కూల్ ప్రిన్సిపాల్ ఉపాధ్యాయని ఉపాధ్యాయులు కరాటే అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు అండ్ కోచ్ మర్రిపెల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో బండి సంజయ్ ని భారీ మెజార్టీతో గెలిపించండి...

కథలాపూర్ మండల కేంద్రంలో పాత్రికేయుల సమావేశం...

భారతీయ జనతా పార్టీ జగిత్యాల జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు కోడిపెల్లి గోపాల్ రెడ్డి

కోరుట్ల ఏప్రిల్ 11 (వుదయం ప్రతినిధి) కథలాపూర్ మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ జగిత్యాల జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు కొడిపెల్లి గోపాల్ రెడ్డి పత్రికా సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో గోపాల్ రెడ్డి మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ పార్లమెంట్ సభ్యులు ప్రస్తుతం కరీంనగర్ నుంచి బిజెపి మనపరిచిన అభ్యర్థి బండి సంజయ్ కుమార్ అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలని కోరుతున్నామన్నారు అదేవిధంగా గత అసెంబ్లీ ఎన్నికల్లో అధికారంలోకి వచ్చి అనేక హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేస్తున్నది కాంగ్రెస్ పార్టీ అని మరోసారి కూడా పనికిరాని మాటలతో మీ ముందుకు వస్తున్నాను కచ్చితంగా కూడా వారిని మనం అడగాలి గత అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలతో వారు మేనిఫెస్టో విడుదల చేసి అనేక పథకాలను మీరేం చేయడం జరిగింది ముఖ్యంగా రైతులకు రైతు భరోసా కింద 15 వేల రూపాయలు అదేవిధంగా ప్రతి క్వింటాలు ధాన్యానికి 500 రూపాయల బోనస్ ఇస్తామని చెప్పి రైతులందరూ కూడా కటింగ్ చేసి రైతులందరూ వరి ధాన్యాన్ని తూర్పాల పట్టి కళ్ళల్లో పోసినారు ఇప్పటికీ దానికి 500 రూపాయలు బోనస్ ను వారు ప్రకటించలేదు రైతు కూలీలకు 12 వేల రూపాయలు సంవత్సరానికి ఇస్తామని చెప్పారు ఇవ్వలేదు అనేక హామీలు ప్రతి మహిళకు 2500 రూపాయలు వారి ఖాతాలో జమ చేస్తామని చెప్పారు పింఛన్లు 4000 రూపాయలు చేస్తామని చెప్పి అనేక హామీలు ఇచ్చారు ఇప్పటివరకు ఇచ్చిన హామీలు పూర్తిస్థాయిలో నెరవేర్చలేకపోవడం ముఖ్యంగా మన వేములవాడ ప్రాంతానికి చెందిన ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కలికోట సూరమ్మ ప్రాజెక్టుని గెలిచిన వెంటనే పనులు చేపడతామని చెప్పి కథలాపూర్ ప్రజలను మోసం చేయడం జరిగింది కాలువల ద్వారా నీళ్లు ఇస్తామని చెప్పి ఇప్పటివరకు పైప్ లైన్ సంబంధించిన పనులు ప్రారంభించలేదు ముఖ్యంగా సిరికొండ తక్కలపల్లి మధ్యలో ఉన్న వంతెన నిర్మాణం మధ్యలో అభ్యంతరంగా అయిపోయింది మళ్లీ వర్షాకాలం వస్తుంది వంతెన నిర్మాణం ఎప్పుడు పూర్తి చేస్తారో మండల ప్రజలకు తెలియజేయాలని భారతీయ జనతా పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నామని ఆ వంతెన పూర్తి కాకపోతే తక్కలపల్లి గ్రామ ప్రజలు అనేక ఇబ్బందికర పరిస్థితులు ఎదుర్కోవాల్సి వస్తుందని వర్షాకాలం పరిస్థితి దారుణంగా ఉన్నది ఎన్ని రోజుల్లో పూర్తి చేస్తారో చెప్పాలని ఎన్నికల్లో రావాలని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తుంది అనేక కార్యక్రమాలను కేంద్ర ప్రభుత్వం చేపట్టడం జరిగింది రైతులకు ధాన్యానికి మద్దతు ధర 1300 నుండి 2200 పెంచడం జరిగిందని అదేవిధంగా యూరియా డిఏపి ముడి సరుకుల ధరలు పెరిగినప్పటికీ పూర్తిగా సబ్సిడీని భారతీయ జనతా పార్టీ కేంద్రంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం భరిస్తుందని వీటన్నింటినీ దృష్టిలో పెట్టుకొని బిజెపి పార్లమెంట్ అభ్యర్థి బండి సంజయ్ కుమార్ ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని మండల ప్రజలను కోరుతున్నామన్నారు ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ కథలాపూర్ మండల అధ్యక్షులు కంటే సత్యనారాయణ భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు రాచమడుగు వెంకటేశ్వరరావు తేడ్డు మహేష్ భూమేష్ ప్రమోద్ సాయి తదితరులు పాల్గొన్నారు

మైనారిటీ సోదరుల ఇండ్లకు వెళ్లి రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసిన జువ్వాడి నర్సింగరావు

కోరుట్ల ఏప్రిల్ 11 (వుదయం ప్రతినిధి) కోరుట్ల నియోజకవర్గం పరిధిలోని కోరుట్ల మెట్పల్లి పట్టణాలలో రంజాన్ పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని పలువురు మైనార్టీ సోదరుల ఇంటికి వెళ్లి రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు ఈ కార్యక్రమంలో జువ్వాడి నర్సింగరావు తో పాటు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు మైనారిటీ సోదరులు తదితరులు పాల్గొన్నారు

విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో ఇరువురి రైతుల మొక్కజొన్న పంట నష్టం.

సుమారుగా రైతులకు రెండు లక్షల రూపాయల పంట నష్టం.

ఖానాపురం ,ఏప్రిల్ 11 (వుదయం ప్రతినిధి): మండలంలోని కొత్తూరు గ్రామంలోని ఇరువురి రైతులు ఏమ్మా కుమారస్వామి, జాటోత్ బద్రు అనే ఇరువురి రైతుల మొక్కజొన్న చేను వద్ద విద్యుత్ షార్ట్ సర్క్యూట్ అయ్యి ఇరువురి రైతుల మొక్కజొన్న పంట ఖాళీ బూడిదై ఇరువురు రైతులకు సుమారుగా రెండు లక్షల రూపాయల పంట నష్టం జరిగినట్లు రైతులు విలపిస్తూ తెలిపారు. ఏమ్మా కుమారస్వామి రెండు ఎకరాల మొక్కజొన్న చేను వద్ద విద్యుత్ షార్ట్ సర్క్యూట్ మొక్కజొన్న పంట మొత్తం పూర్తిగా కాలి బూడిదై సుమారుగా లక్ష 60 వేల పంట నష్టం జరిగినట్లు తెలుపుతూ, అలాగే జాటోత్ బద్రు అనే రైతు మొక్కజొన్న చేను వద్ద విద్యుత్ షార్ట్ సర్క్యూట్ అయి మొక్కజొన్న చేయను పూర్తిగా కాలి బూడిదై సుమారుగా 40 వేల పంట నష్టం జరిగినట్లు రైతులు గ్రామస్తులు తెలిపారు. నష్టపోయిన ఇరువురి రైతులను ప్రభుత్వపరంగా ఆదుకోవాలని ప్రభుత్వాన్ని రైతులు గ్రామస్తులు కోరారు.

టీబీసీ జేఏసీ సీనియర్ సిటీజేన్స్ ఆధ్వర్యంలో పూలే జయంతి వేడుకలు...

జగిత్యాల ఏప్రిల్ 11 (వుదయం ప్రతినిధి) టీబీసీ జేఏసీ తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖల ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు నిర్వహించారు గురువారం తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జిల్లా సమావేశ మందిరంలో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు సందర్భంగా టీబీసీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు సీనియర్ సిటీజేన్స్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో టీబీసీ జేఏసి సీనియర్ సిటీజేన్స్ పెన్షనర్స్ అసోసియేషన్ల ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి ఆయా సంఘాల ప్రతినిధులు నివాళులర్పించారు అనంతరం హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ పదేళ్ళ నుంచి బీసీ సంఘాలు ఉద్యమిస్తున్నా కేంద్ర ప్రభుత్వం బీసీ బిల్లు పార్లమెంట్ లో పెట్టడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు బీసీ ఉద్యోగులకు పదోన్నతుల్లో రిజర్వేషన్లు కల్పించాలని బీసీ లకు అట్రాసిటీ చట్టం వర్తింపజేయాలని బీసీ లకు కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల అసెంబ్లీలో కుల గణన కోసం 150 కోట్లు కేటాయింపు ఉత్తర్వులు జారీ చేయడం కుల గణన అనంతరం బీసీ సబ్ ప్లాన్ అమలు చేస్తామనమని బీసీ సంక్షేమ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు పూలే స్ఫూర్తితో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బీసీ వర్గాలకు సామాజిక న్యాయం అందేలా చూడాలని కోరారు ఈకార్యక్రమంలో టీబీసీ జేఏసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండారి విజయ్ సీనియర్ సిటీజేన్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం కోశాధికారి వి ప్రకాష్ రావు పెన్షనర్స్ జిల్లా సహాయ అధ్యక్షులు హన్మంత్ రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లం విజయ్ ఉపాధ్యక్షులు ఎండి యాకూబ్ జర్నలిస్టు దూడం శ్రీశైలం మహిళా జేఏసీ జిల్లా అధ్యక్షురాలు గంగం జలజ వివిధ సంఘాల ప్రతినిధులు పి ఆశోక్ రావు సత్యనారాయణ యాకూబ్ హుస్సేన్ కిషన్ రావు సూర్యనారాయణ విట్ఠల్ గంగాధర్ బక్కశెట్టి లక్ష్మి విజయ పద్మ తదితరులు పాల్గొన్నారు

నయీమ్ కు ఈద్ శుభాకాంక్షలు తెలిపిన జువ్వాడి నర్సింగరావు

కోరుట్ల ఏప్రిల్ 11 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త ఏ ఏ గ్రూప్ ఆఫ్ కంపెనీ అధినేత అలహాజ అబ్దుల్ నయీమ్ నివాసంలో రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ఈద్ శుభాకాంక్షలు తెలియజేసిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు ఈ కార్యక్రమంలో జువ్వాడి నర్సింగరావు తో పాటు కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం కౌన్సిలర్ ఎంబీఏ నాగభూషణం కాంగ్రెస్ పార్టీ నాయకులు శీలం వేణుగోపాల్ సంఘ లింగం అక్బర్ పసుల కృష్ణ ప్రసాద్ మాజీ కౌన్సిలర్ శోగ్రాభి కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

ఘనంగా మహాత్మ జ్యోతిరావుపూలే జయంతి

దేవరకద్ర, ఏప్రిల్ 11(ఎ.ఎం.ఎస్): వనపర్తి జిల్లా కేంద్రంలోని 197వ జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దళిత అభివృద్ధి సంఘం అధ్యక్షులు బి. హన్మంతు మాట్లాడుతూ.. అభ్యుదయవాదులు మహనీయుల ఆదర్శాలను ప్రతి ఒక్కరూ పాటించాలని, భవిష్యత్తు తరాలకు మహాత్మ జ్యోతిరావు పూలే చూపిన బాట ఆదర్శంగా నిలువాలని అన్నారు.

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడి బౌతిక దేహం కు నివాళులర్పించిన ఎమ్మెల్యే జయ వీర్

తిరుమలగిరి సాగర్ ఏప్రిల్ 11 (వుదయం ప్రతినిధి)తిరుమలగిరి సాగర్ మండలంలోని చింతలపాలెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యల్లమల బిక్షమయ్య అనారోగ్యంతో మరణించారు విషయం తెలుసుకొన్న స్థానిక శాసనసభ్యులు కుందూరు జయవీర్ అయన భౌతిక దేహముకి పూలమాలవేసి నివాళులర్పించి,వారి కుటుంబానికి ఓదార్చి తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి ,కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపల్లి శేఖర్ రెడ్డి, నాయకులు రామకృష్ణ, వినయ్ రెడ్డి, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు నాగరాజు, ఉపాధ్యక్షులు మేరావత్ ముని నాయక్, మండల పార్టీ అధ్యక్షు కృష్ణా నాయక్, మండల నాయకులు చిన్న రామయ్య ,హచ్చు నాయక్,శౌరి నాయక్, నాగేందర్ నాయక్, కొండల్, బిక్కు నాయక్, బిచ్చాలు నాయక్ సైదారావు, కాశీరాం, శ్రీను, నాగరాజు, రాము, తదితరులు పాల్గొన్నారు.

రంజాన్ వేడుకల్లో పాల్గొన్న మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

ధర్మపురి ఏప్రిల్ 11(వుదయం విలేకరి):రంజాన్ పర్వదినం పురస్కరించు కుని గురువారం పట్టణంలో ధర్మపురి మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు షబ్బీర్ నివాసంలో ఏర్పాటు చేసిన విందులో మాజీ మంత్రి, పెద్దపల్లి పార్లమెంట్ బీఆర్ ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ పాల్గొని ముస్లిం సోదరులకు అలైబలై ఇచ్చి ఈద్ ముబారక్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి,మున్సిపల్ చైర్మన్ సంగి.సత్తెమ్మ,మాజీ మార్కెట్ చైర్మన్ రాజేష్, కౌన్సిలర్స్ వేణు, యూనిస్,కో ఆప్షన్ వసంత్, అలీమ్,నాయకులు సంగి శేఖర్, లక్ష్మణ్, షబ్బీర్, నర్సయ్య, బాలరాజ్, నక్క రాజేందర్, రంజిత్, మహేష్ శ్యామ్, పాల్గొన్నారు.

టీడీపీలోనే బీసీ'లకు సముచిత స్థానం.

- వైసీపీ పాలనలో వెనుకబడ్డ బీసీ'లు.
- కలిసి శ్రమిద్దాం.. కలిసి పోరాడుదాం.
- జయహో బీసీ సభలో "పులివర్తి సుధారెడ్డి.

తిరుపతి జిల్లా, చంద్రగిరి, ఏప్రిల్ 12(వుదయం ప్రతినిధి): తెలుగుదేశం పార్టీలో బీసీలకు సముచిత స్థానం కల్పించిన ఘనత స్వర్గీయ నందమూరి తారక రామారావు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లకు దక్కుతుందని చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధారెడ్డి అన్నారు. గురువారం ఐతేపల్లి, పనపాకంలో జరిగిన జయహో బీసీ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. వైసిపి పాలనలో బీసీలు వెనకబడి పోయారని, బీసీ సంక్షేమానికి ఆనాడు చంద్రబాబు అనేక సంక్షేమ పథకాలు, వివిధ కార్పొరేషన్ ల ద్వారా చేయూత అందించారని, నేడు రాష్ట్ర ప్రభుత్వం అవి అన్నీ అమలు చేయకుండా బీసీలను చిన్న చూపు చూస్తోందన్నారు. బీసీల అభివృద్ధి కోరుకునేది టిడిపి పార్టీ అని అన్నారు. ఈ రాష్ట్ర భవిష్యత్ దృష్ట్యా బీసీలు అందరు ఎకతాటిపైకి వచ్చి తెలుగుదేశం పార్టీ కి మద్దతుగా నిలవాలని కోరారు. అంతేకాకుండా బీసీలు అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చెందాలంటే చంద్రబాబునాయుడుని ముఖ్యమంత్రిని చేసుకుంటేనే సాధ్యమవుతుందని తెలిపారు.

కలిసి శ్రమిద్దాం.. కలిసి పోరాడుదాం.

చంద్రగిరి నియోజకవర్గంలో దాదాపు లక్ష మంది బీసీ సోదరులు ఉన్నారని అందరూ కలిసి శ్రమిద్దాం.. కలిసి పోరాడుదాం అని పులివర్తి నాని పిలుపునిచ్చారు. పిలుపు మేరకు సమాజంలో సగభాగమైన బీసీలను వైకాపా పార్టీ వేధిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేసారు. బీసీల క్షేమం కోరి గతంలో తెలుగుదేశం పార్టీ మంజూరు చేసిన అనేక సంక్షేమ కార్యక్రమాలను, 30కి పైగా పథకాలను రద్దుచేసి ఆర్థికంగా ఎదగకుండా అణగదొక్కారని ఆరోపించారు. మూడు వందలకు పైగా బీసీ లను చిత్రహింసలకు గురిచేశారు. వయస్సు తారతమ్యం లేకుండా కొందరిని చంపడం జరిగిందని, తెలుగు దేశం పార్టీ అధికారంలోకి రాగానే బీసీల జోలికి రావాలంటేనే భయపడేలా బీసీ రక్షణ చట్టం తెలుగుదేశం పార్టీ తీసుకువస్తుందని తెలిపారు. అలానే బీసీల అభివృద్ధే తమ ధ్యేయమని.. బీసీలను ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా ఉన్నతస్థానాలకు తీసుకువెళ్లేలా కృషి చేస్తామని తెలిపారు.

చలివేంద్రం ప్రారంభించినా ఏమ్మెల్యే సామెల్

యాదాద్రి భువనగిరి / ఏప్రిల్ 11 వుదయం ప్రతినిధి : మోత్కూరు మున్సిపాలిటీ కేంద్రంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చౌరస్తాలో డిఫెన్స్ వినియోగదారుల హక్కుల సంఘం గౌరవ అధ్యక్షులు పసల మరియన్న సహకారంతో ఏర్పాటు చేసిన చలివేంద్రం ను తుంగతుర్తి నియోజకవర్గం శాసనసభ్యులు మందుల సామెల్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మోత్కూరు మున్సిపాల్ చైర్మన్ గుర్రం కవిత లక్ష్మినరసింహ రెడ్డి పైల్లా సోమిరెడ్డి గుంబొయిన రామచంద్రర్ డిఫెన్స్ వినియోగదారుల హక్కుల సంఘం ప్రధాన కార్యదర్శి అన్నదాస్ మచ్చగిరి ఉపాధ్యక్షులు ఎర్రవెల్లి నాగేశ్వర్ సలహాదారులు శివరాత్రి మత్యగిరి ఊర సారయ్య సహాయ కార్యదర్శి కేశగళ్ల రాజు కమిటీ సభ్యులు ముక్కేర్ల రామకృష్ణ వడకల సుదర్శన్ గుగ్గిళ్ళ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

యాదాద్రి భువనగిరి / ఏప్రిల్ 11 వుదయం ప్రతినిధి : మోత్కూర్ మున్సిపాలిటీ కేంద్రంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతిని బిజెపి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మహాత్మ జ్యోతిరావు పూలే సంఘసంస్కర్త సామాజిక విప్లవకారుడు రచయిత తత్వవేత్త మహిళల విద్య కోసం తన భార్య సావిత్రి పూలే బాయికి విద్య నేర్పి మహిళలకు విద్య నేర్పించిన మహా జ్ఞాని పూలే బాల్య వివాహాలు అరికట్టిన మహానీయుడు వారి ఆశయ సాధన కోసం పాటుపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పోచం సోమయ్య తో పాటు జిల్లా సీనియర్ నాయకులు కొంత నాగార్జున్ రెడ్డి దొంతినరసింహారెడ్డి గౌరు శ్రీనివాస్ చేకూరి మల్లేష్ ముత్తినేని తిరుమలేష్. కందుకూరి ప్రకాష్ ఎడ్ల రామ్ అన్నెపు సత్యనారాయణ నిలిగొండ మచ్చగిరి భయాన్ని రాజు సజ్జన మనోహర్ టంగుటూరి వెంకన్న పురుగుల కృష్ణ నల్ల మానిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బస్సు డ్రైవర్ లకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసిన డిప్యూటీ ఆర్ఎం భానుకిరణ్

చెన్నరావుపెట (వుదయం న్యూస్ ప్రతినిధి) ఏప్రిల్ 11: ఆర్టీసీ నర్సంపేట డిపోలో అద్దె బస్సు డ్రైవర్ గా పని చేస్తున్న ఎండీ. ముస్తఫాకు వరంగల్ డిప్యూటీ రీజినల్ మేనేజర్ భానుకిరణ్ గురువారం రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. హనుమకొండ ఆర్ఎం ఆఫీస్ లో ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకుని శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. భానుకిరణ్ డ్రైవర్ ముస్తఫా యోగ, క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ముస్తఫా వరంగల్-2 డిపో డీఎం సురేష్ గారిని కలిశారు. ముస్తఫా ఆర్టీసీలో సుమారు 20 సంవత్సరాల నుండి అద్దె బస్సు డ్రైవర్ గా విధులు నిర్వర్తిస్తున్నారు. డిప్యూటీ ఆర్ఎంను కలువడంతో సంతోషం వ్యక్తం చేశారు. మహ్మద్ ప్రవక్త లా ఇల్లాహ ఇల్లాల్ల అనే సూత్రం ప్రకారం మానవులను కష్టాల నుంచి కాపాడేందుకే ఈ పవిత్రమైన రంజాన్ ను సృష్టించినట్లు చరిత్ర చెబుతోందని డ్రైవర్ ముస్తఫా తెలిపారు. ఆయన వెంట మరో అద్దె బస్సు డ్రైవర్ కాటబత్తిని అరుణ్ కుమార్ ఉన్నారు.

వ్యాసరచన పోటీల విజేతలను ప్రకటించిన అంబేద్కర్ ఉత్సవ కమిటీ

అలంపూర్ ఏప్రిల్ 11 (వుదయం ప్రతినిధి): బాబాసాహెబ్ డా. బీ. ఆర్ అంబేద్కర్ జయంతి 133 జయంతి సందర్భంగా అంబేద్కర్ ఉత్సవ కమిటీ- అయిజ వారి ఆధ్వర్యంలో ఈ నెల ఏప్రిల్ 6వ తేదీ అయిజ లో జరిగిన వ్యాసరచన పోటీలో వివిధ ప్రభుత్వ, ప్రవేట్ పాఠశాలలకు చెందిన 8,9,10 తరగతి కి చెందిన విద్యార్థి, విద్యార్థినీలు 240 దాక పాల్గొనడం జరిగింది. ఈ పోటీలలో మొదట బహుమతి ఠాగూర్ స్కూల్ అయిజ కు చెందిన జోషిత, రెండవ బహుమతి బి.జి.ఆర్. హై స్కూల్ అయిజ కు చెందిన డి. వినోద్ కుమార్, మూడవ బహుమతి ఎస్.ఆర్. విద్యానికేతన్ గద్వాల కు చెందిన ఎస్. అర్మిన్ నిస్సి విజేతలుగా నిలవడం జరిగింది అని కమిటీ సభ్యులు ఒక ప్రకటనలో తెలపడం జరిగింది. ఇట్టి విజేతలకు రానున్న అంబేద్కర్ జయంతి రోజు ఏప్రిల్ 14 నాడు బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమం ఉంటుంది అని ఉత్సవ కమిటీ సభ్యులు తెలపడం జరిగింది.

చదువుతో ఏదైనా సాధించవచ్చు

- రిటైర్డ్ ఎంపీడీవో ఫారూఖ్ హుస్సేన్

అలంపూర్ ఏప్రిల్ 11 (వుదయం ప్రతినిధి): కులం, మతం అనేది చదువుకు ఉండదని చదువుకుంటే ఏదైనా సాధించవచ్చని రిటైర్డ్ ఎంపీడీవో ఫారూక్ హుస్సేన్ అన్నారు. రంజాన్ పండుగ అనంతరం జామియా మసీదు ఆవరణలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో ముందుగా రిటైర్డ్ ఎంపీడీవో ఫారక్ హుస్సేన్ ఈ మధ్యకాలం లో ప్రభుత్వ ఉద్యోగుల్లో కొలువు సాధించిన నర్సింగ్ ఆఫీసర్లు మహమ్మద్ ముర్తుజా, మహమ్మద్ సాదిక్, ఉపాధ్యాయుడు సద్దాం, విద్యుత్ ఉద్యోగి దాదాభాషకు ఆల్ ఖైద్ కమిటీ సభ్యులు, మత పెద్దలు డాక్టర్ అబ్దుల్ అజీమ్, మహమ్మద్, పైల్వాన్, చాంద్, శాలం, డాక్టర్ హుస్సేన్, హాజీ భాషలు వీరిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఉద్యోగ రీత్యా ప్రతి ఒక్కరికి రిటైర్మెంట్ అనేది తప్పనిసరి అని, ఉద్యోగం సాధించిన వారు రాబోయే తరానికి ఉపయోగకరంగా ఉండే విధంగా సమాజ అభివృద్ధి కోసం పాటుపడాలన్నారు. రాష్ట్ర బాగు కోసం తమ విధులను నిర్వహించా లన్నారు. కుల మతాలకు అతీతంగా జీవిస్తూ చదువుతో ఏదైనా సాధ్యమని ఈ సమావేశ వేదికతో తెలుస్తుందని మత పెద్దలు తెలిపారు. ఉద్యోగాలు సాధించిన వారిలో ఉర్దూ స్కూల్లో చిన్నపాటి చదువును కొనసాగించి, పై చదువులను తెలుగు మీడియం, ఆపై చదువులను ఇంగ్లీష్ మీడియం చదివి ఉద్యోగాలు సాధించడం చాలా సంతోషమన్నారు. అనంతరం రంజాన్ మాసంలో 30 రోజులపాటు నమాజ్ పూర్తి ఖురాన్ చదివి అందరి సుఖశాంతుల కోసం ప్రత్యేక దువా చేసిన ఆఫీస్ అబ్బాస్ ను కూడా మత పెద్దలు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మసీదు ముత్తవల్లి, మహబూబ్ పాషా, కలీం చోటా చాంద్, హర్షద్ ఇబ్రహీం రహమత్ షాలిబాషా, చోటు, అన్వర్ హబీబ్ తదితరులు ఉన్నారు.

జ్యోతిరావు పూలే ఆశయ సాధనకు కృషి చేద్దాం

నర్సయ్య, గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

ముధోల్, ఏప్రిల్11 (వుదయం ప్రతినిధి): విద్యా ప్రదాత, సామాజిక న్యాయం కోసం బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయ సాధనకు కృషి చేయాలని పలువురు అన్నారు. ముధోల్ మండల కేంద్రంలోని పూలే చౌక్ లో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను ముధోల్ మండల పూలే విగ్రహ కమిటీ, గ్రామస్తుల ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రముఖ గాయకుడు గద్వాలే బింబిసార్ పూలే దంపతులు చేసిన కృషి చదువు, మహిళల హక్కుల గురించి పాట రూపంలో పాడి వారి సేవలను గుర్తు చేశారు. అదేవిధంగా శృంగారే గంగాధర్ కవిత్వం రూపంలో పూలే దంపతులను గుర్తు చేశారు. ఆయన మాట్లాడుతూ.. భారత దేశంలో పరోపకారం, దయ, కరుణ, మానవత్వం, కృషి అనే విషయంలో మహాత్మా పూలే అగ్రగణ్యుడని పేర్కొన్నారు. అనంతరం పలువురు మాట్లాడుతూ.. భారతదేశంలో బడుగు, బలహీన వర్గాలకు చెందిన ప్రజలు అన్ని రంగాలలో ముందుకు సాగుతున్నారని అంటే దాని కారణం మహాత్మ జ్యోతిరావు పూలే చేసిన చేసిన త్యాగఫలం అని పూలే సేవలను కొనియాడారు. ప్రతి ఒక్కరికి విద్య అవసరం అని ఎలుగెత్తి చాటిన మహాత్ముడు పూలే అని అన్నారు. మహిళలు చదువుకుంటేనే అసమానతలు తొలిగిపోతాయని భావించి మొదట తన భార్య సావిత్రీబాయి పూలేని విద్యావంతురాలిని చేసిన గొప్ప ఆచరణవాది అని కొనియాడారు. సామాజిక తత్వవేత్త, సంఘసంస్కర్త, యుగపురుషుడని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ జ్యోతిరావు పూలే గురించి తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పూలేను స్ఫూర్తిగా తీసుకొని వారి అడుగుజాడల్లో నడవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పూలే విగ్రహ కమిటీ అధ్యక్షుడు పోతన్న యాదవ్, క్యాషియర్ మంత్రి సాయన్న, విశ్వంబర్ ప్రధాన కార్యదర్శి తాటివార్ రమేష్, మాజీ సర్పంచ్ వెంకటాపూర్ రాజేందర్, బీఎస్ఐ నిర్మల్ జిల్లా ఆర్గనైజర్ గంగాధర్ శృంగారే, వాగ్మారే నారాయణ, శృంగారే రాహుల్, చాత రాజు దుర్గాప్రసాద్, సునీల్, వందేమాతరం, పున్నం కుమార్, బింబిసార్, జీవన్, అశోక్, ధర్మేందర్,

ఎమ్మార్పీఎస్ చెన్నారావుపేట మండల కమిటీ ఎన్నిక

చెన్నరావుపెట. (వుదయం న్యూస్ ప్రతినిధి) ఏప్రిల్. 11: ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య మాదిగ జాతీయ నాయకులు గుర్రాల శ్రీనివాస్ మాదిగ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు కేదాసి మోహన్ మాదిగ, రాష్ట్ర నాయకులు పోలుమరి బాలస్వామి ఆదేశాల మేరకు చెన్నారావు లో,నూతన మండల కమిటీ ఎన్నుకోవడం జరిగింది, ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన వరంగల్ జిల్లా జిల్లా అధ్యక్షులు నమిండ్ల క్లైమేట్ , వరంగల్ జిల్లా తూర్పు నియోజకవర్గ ఇన్చార్జి వక్కల కుమారస్వామి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు దళిత రత్న వడ్డూరి కుమారస్వామి మాట్లాడుతూ' మహాత్మ జ్యోతిరావు పూలే 197వ జయంతిని పురస్కరించుకోవడం,' చాలా ఆనందకరం ' అతను అంటరానితనం, కుల వ్యవస్థ నిర్మూలనతో పాటు మహి శోధనకు కృషి చేశాడు, 1873 సెప్టెంబర్ 24న పూలే తన అనుచరులతో కలిసి దిగువ కులాల ప్రజలకు సమాన హక్కులను పొందటానికి సత్యశోధక్ సమాజ్ ను ఏర్పాటు చేశాడు అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పనిచేసిన ఈ సంఘంలో అన్ని మతాలు కులాల ప్రజలు కూడా చేరవచ్చని అన్నాడు, అనంతరం, వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గ ఇన్చార్జి ఆకుల పెళ్లి ఉప్పలయ్య ఆధ్వర్యంలో చెన్నారావుపేట మండల కమిటీ ఎన్నుకోవడం జరిగింది, ఎమ్మార్పీఎస్, చెన్నారావుపేట మండల అధ్యక్షులు పానుగంటి ప్రభాకర్, ఉపాధ్యక్షులు చిలువేరు యాకోబ్, ప్రధాన కార్యదర్శి మైదం మాణిక్యం, కార్యదర్శి కల్లెపాక ఎల్లా స్వామి, అధికార ప్రతినిధి అబ్బదాసి భాస్కర్, కార్యదర్శి మాదాసి శంకర్, మరియు ఎమ్మార్పీఎస్ , నర్సంపేట నియోజకవర్గ ఇన్చార్జి ఆకుల పెళ్లి ఉప్పలయ్య, ఆధ్వర్యంలో మహిళా మండల అధ్యక్షురాలను ఎన్నుకోవడం జరిగింది, చెన్నారావుపేట మహిళా మండల అధ్యక్షురాలు మాదాసి లత, ఉపాధ్యక్షురాలు పైసా రజిత, మట్టేవాడ రజిత, మంజుల, తదితరులు పాల్గొనడం జరిగింది.

ఘనంగా రంజాన్ వేడుకలు.

లక్షెట్టిపేట్ ఏప్రిల్ 11 : (వుదయం విలేఖరి)ముస్లింలు అత్యంత పవిత్రంగా భావించే రంజాన్ పర్వదిన వేడుకలను గురువారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండలంలోని పలు గ్రామాలతో పాటు మున్సిపాలిటీలో పలు చోట్ల ప్రత్యేక నమాజులు చేశారు. స్థానిక ఫిర్దోజ్ నగర్ ఈద్గా వద్ద ముస్లీం మత పెద్దల సమక్షంలో సామూహిక ప్రార్థనలు నిర్వహించారు. దివ్య ఖురాన్ లోని ప్రవక్త బోధనలను వివరించారు. వేకువ జామునే చిన్న, పెద్ద నూతన వస్త్రాలు ధరించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈద్గ తో పాటు పలు కూడళ్ళలో హిందూ ముస్లీం లు పరస్పరం పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఎస్సై చంద్ర కుమార్ ఆధ్వర్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పోలీసులు బందోబస్తూ నిర్వహించారు.

శిశుమందిర్ పాఠశాలను సందర్శించిన ఆదిలాబాద్ విభాగ్ సహా కార్యదర్శి

ముధోల్, ఏప్రిల్11 (వుదయం ప్రతినిధి): ఆదిలాబాద్ విభాగ్ సహా కార్యదర్శి శ్రీ సరుకొండ దామోదర్ ముధోల్ మండల కేంద్రములోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఉన్నత పాఠశాలను సందర్శించి ఆచార్యులు, ప్రబంధకారిణితో సమావేశమై పోషక సంపర్కం, పరీక్షలు, సంఖ్యా ప్రయత్నం, ప్రశిక్షణ వర్గలు, నూతన భవన నిర్మాణ పనులు మొదలగు విషయాలను చర్చించి సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా కోశాధికారి ధర్మపురి సుదర్శన్, ప్రధానాచార్యులు సారథి రాజు, ఆచార్యులు, ప్రబంధకారిణి సభ్యులు పాల్గొన్నారు.

జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన

- ఎమ్మెల్యే విజయుడు

అలంపూర్ ఏప్రిల్ 11 (వుదయం ప్రతినిధి): అలంపూర్ పట్టణంలో మహాత్మాజ్యోతి రావు ఫూలే జయంతి సందర్భంగా అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు వారి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఎమ్మెల్యే విజయుడు మాట్లాడుతూ వెనుకబడిన బడుగు, బలహీన వర్గాల హక్కుల మహిళ అభ్యున్నత కోసం కృషి చేసిన దేశ సమాజ పునర్నిర్మాణకు జ్యోతిరావు పూలే చేసిన విశేష కృషి వెనుకబడిన తరగతుల సంక్షేమం, ఆయన జీవితం భావి తరాలకు ఆదర్శనీయం అని అన్నారు. ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు నూతన సంవత్సర పంచాంగం అందజేసిన ఉప్పల రమేష్



యాదాద్రి భువనగిరి / రాజాపేట ఏప్రిల్ వుదయం ప్రతినిధి : రాజాపేట మండల కేంద్రంలోని అతిమహిమాన్విత, పురాతన, కోరిన కోరికలు తీర్చే సకల దేవత నిలయం అయిన శ్రీ రామకృష్ణ సాయి మందిరం ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రచురించిన శ్రీ క్రోధి నామ సంవత్సర పంచాంగం బుధవారం ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు అందజేశారు. ఆలయ ట్రస్ట్ సభ్యులు ఉప్పల రమేష్ పంచాంగం అందజేసి చేనేత శాలువతో బీర్ల ఐలయ్యను సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన సంతోషం వ్యక్తం చేశారు.

గద్వాల కలెక్టరేట్ లో ఫూలే జయంతి వేడుకలు

గద్వాల ఏప్రిల్ 11 (వుదయం ప్రతినిధి): గద్వాల జిల్లా కేంద్రంలోని ఐడిఓసి కార్యాలయ ఆవరణలో మహాత్మా జ్యోతిరావు ఫూలే జయంతి వేడుకలను జిల్లా కలెక్టర్ సంతోష్ గురువారం ఘనంగా నిర్వహించారు. జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ వేడుకలకు జిల్లా కలెక్టర్ సంతోష్, అదనపు కలెక్టర్లు అపూర్వ చౌహాన్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లు అర్పించారు.

ప్రమాదంలో గాయపడిన వారిని పరామర్శించిన అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ, నాయకులు డాక్టర్ మోపతయ్య...

అచ్చంపేట2024 ఏప్రిల్ 11 (వుదయం ప్రతినిధి) నాగర్ కర్నూల్ జిల్లా... అచ్చంపేట నియోజకవర్గం ఉప్పునుంతల మండలంలోని కంసానిపల్లి గ్రామంలో గురువారం రోజు ఉదయం ఉపాధిహామీ పనికి వెళ్లి వస్తుండగా ప్రమాదవశాత్తు ట్రాక్టర్ అదుపుతప్పి కింద పడింది. ఘటనలో ట్రాక్టర్ లో ప్రయాణిస్తున్న 20 మందికి గాయాలయ్యాయి. విషయం తెలిసిన అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ మోపతయ్య అచ్చంపేట ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి గాయపడిన వారిని పరామర్శించారు. అనంతరం ఎమ్మెల్యే వంశీకృష్ణ, వైద్యులతో మాట్లాడి గాయపడిన వ్యక్తులకు వైద్యం అందించారు.గాయపడిన ప్రతి ఒక్క వ్యక్తి దగ్గరికి వెళ్లి పరీక్షలు నిర్వహించారు.మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు.

ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి ఉత్సవం

అలంపూర్ ఏప్రిల్ 11 (వుదయం ప్రతినిధి): అయిజ మున్సిపాలిటీ అంబేద్కర్ విగ్రహం దగ్గర మహాత్మ జ్యోతిరావు పూలే 197 వజయంతిని అంబేద్కర్ ఉత్సవ కమిటీ, ప్రజా సంఘాలు, ప్రజా ప్రతినిధుల ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెనుకబడిన బలహీన వర్గాల హక్కుల కోసం, మహిళల అభ్యున్నతి కోసం, సమ సమాజ పునర్నిర్మాణం కోసం చేసిన కృషి, భావి తరాలకు ఆదర్శమన్నారు. ఈకార్యక్రమంలో అంబేద్కర్ ఉత్సవ కమిటీ, ప్రజాసంఘాలు, నాయకులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

రంజాన్ వేడుకల్లో కాంగ్రెస్ నాయకులు సుంకి రెడ్డి రాఘవేందర్ రెడ్డి

వెల్దండ ఏప్రిల్ 11 వు ద యం (ప్రతినిధి) నియోజకవర్గంలోని ఆయా మండలాల్లో గురువారం నిర్వహించిన రంజాన్ వేడుకల్లో ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ కాంగ్రెస్ నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి పాల్గొని ముస్లిం సోదరులకు అలై బలై ఇచ్చి ఈద్ ముబారక్ తెలిపారు వెల్దండ మండల కేంద్రంలోని మైనార్టీ నాయకులు రషీద్ స్వగృహంలో ఏర్పాటుచేసిన తేనేటి విందులో పాల్గొన్నారు అనంతరం రాఘవేందర్ రెడ్డి కి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు ఐక్యత ఫౌండేషన్ సభ్యులు రమేష్ నాయక్, కొండల్ యాదవ్,, పంతుల నాయక్, మల్లయ్య, రాహుల్, మహేష్, తోపాటు పలువురు పాల్గొన్నారు.

ముధోల్ లో ఘనంగా రంజాన్ వేడుకలు

ముధోల్, ఏప్రిల్11 (వుదయం ప్రతినిధి): ముధోల్ మండలంతో పాటు మండలంలోని వివిధ గ్రామాలలో ఈదుల్ ఫితర్ (రంజాన్) పర్వదినాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని ఈద్గా ప్రాంగణంలో ముస్లిం సోదరులు ఆనందోత్సాహాలతో పండుగను ఘనంగా ఆచరించారు. రంజాన్ పండుగ ప్రాముఖ్యతను గురించి మత గురువులు వివరించారు. కఠోర ఉపవాస దీక్షలు ముగిసిన అనంతరం రంజాన్ వేడుక మత సామరస్యానికి ప్రతీకగా నిలిచింది. మహ్మద్ ప్రవక్త బోధించిన అంశాలను మతపెద్దలు ఉపదేశించారు. ప్రత్యేక వస్త్రధారణ, సంప్రదాయ దుస్తులతో ముస్లిం సోదరులు సందడి చేశారు. ఈ సందర్భంగా ఈద్గా, మసీదు, పెద్దల సమాధుల వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేసి పూజలు నిర్వహించారు. అనంతరం వయస్సు, కుల, మత తారతమ్యం లేకుండా ఒకరికొకరు ఆలింగనం చేసుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. హిందు బంధువులు వారికి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఈద్గా వద్ద అన్ని ఏర్పాట్లు చేశారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా సీఐ మల్లేష్ ఆధ్వర్యంలో ఎస్సై సాయి కిరణ్ ఈద్గా, మసీద్‌ల వద్ద పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేశారు.

ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

యాదాద్రి భువనగిరి / ఏప్రిల్ వుదయం ప్రతినిధి : మ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్న ఆదేశాల మేరకు ఆలేరు పట్టణ కేంద్రంలో జ్యోతిరావు పూలే 197వ జయంతి గజమాలవేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షులు కూరెల్ల రమేష్ మదిగ జిల్లా ప్రధాన కార్యదర్శి బొట్ల శ్రీనివాస్ మాదిగ జిల్లా అధికార ప్రతినిధి భూసి మహేష్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వైరపాక నాగరాజు జిల్లా ఉపాధ్యక్షులు లు సంగీ స్వామి గుర్రం మహేందర్ జిల్లా %వీంట% , కన్వీనర్ కొంపెల్లి వెంకన్న మండల అధ్యక్షులు మురళి తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాకుళ సాయుధ పోరాట యోధుడు విప్లవోద్యమ అగ్రనేత పైలా ఆశయాలను కొనసాగిద్దాం.

సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య.శ్రీకాకుళ సాయుధ పోరాట నిర్మాత కామ్రేడ్ పైలా వాసుదేవరావు రూపొందించిన ప్రతిఘటనా పోరాట సిద్ధాంతమే పీడిత ప్రజల విముక్తికి మార్గమని గౌని ఐలయ్య అన్నారు. కామ్రేడ్ పైలా వాసుదేవరావు వర్ధంతి సందర్భంగా బయ్యారం గడ్డం వెంకట్రామయ్య విజ్ఞాన కేంద్రంలో ఆయన చిత్ర పటానికి పుష్పాలతో నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఐలయ్య ప్రసంగిస్తూ ఆయన ఉన్నత ఉద్యోగమైన ఉపాధ్యాయ వృత్తిని 1968 నాటికే వదులుకొని ఆదివాసి గిరిజనులను చైతన్యవంతం చేసి విప్లవోద్యమ అగ్ర నాయకుడిగా ఎదిగాడని అన్నారు.కామ్రేడ్ పైలా వాసుదేవరరావు నిరాడంబర జీవితం,సిద్ధాంతనిబద్ధత,జీవితాంతం ఆదివాసీ గిరిజనుల కోసం అజ్ఞాత యోధుడిగా పోరాడిన ఆయన జీవితాన్ని ,సిద్ధాంతం పోరాటస్ఫూర్తిని ఆదర్శవంతంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.శ్రీకాకుళ గిరిజన రైతాంగ సాయుధపోరాటం ఉవ్వెత్తున సాగి అసమాన త్యాగాలను నమోదుచేసిందని,వెంపటాపు సత్యం, ఆదిభట్ల కైలాసం, తామాడ గణపతి,పంచాది క్రిష్ణమూర్తి, పాణిగ్రాహి,చినబాబు లాంటి అనేక మందిని రాజ్యం కర్కశంగా హత్య చేసిన తర్వాత శ్రీకాకుళ పోరాట బాధ్యతను పైలా తన భుజాలపై వేసుకొని ముందుకు తీసుకు పోయాడని,ఆఉద్యమం తీవ్ర అణిచివేతకు గురై కోలుకోలేని నష్టాలకు గురైనప్పుడు ఆఉద్యమాన్ని నిలబెట్టుకోవటానికి ఆంధ్రప్రదేశ్ విప్లవకారుల కమిటీతో చర్చలు జరిపి అందులో ఐక్యమయ్యాడని అన్నారు. శ్రీకాకుళ పోరాట స్ఫూర్తితో కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డితో కలిసి గోదావరిలోయలో ప్రతిఘటనా పోరాటాన్ని నిర్మించటంలో ప్రధాన పాత్ర పోషించాడని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రగతి శీల యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తుడుం వీరభద్రం,పిడిఎస్యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నేతకాని రాకేశ్,మాజీ సొసైటీ చైర్మన్ రామగిరి బిక్షం, పార్టీ గ్రామ నాయకులు ఊకె శేషు,జెరిపోతుల బుచ్చయ్య, మహేశ్,కొదుమూరి నాగేశ్వరరావు, ఎనుగుల మురళీ, వీరబోయిన ఐలయ్య,రెడ్డిమల్ల విశ్వనాధం తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాకుళ సాయుధ పోరాట యోధుడు విప్లవోద్యమ అగ్రనేత పైలా ఆశయాలను కొనసాగిద్దాం

– సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య.

బయ్యారం(వుదయం ప్రతినిధి)ఏప్రిల్ 11: శ్రీకాకుళ సాయుధ పోరాట నిర్మాత కామ్రేడ్ పైలా వాసుదేవరావు రూపొందించిన ప్రతిఘటనా పోరాట సిద్ధాంతమే పీడిత ప్రజల విముక్తికి మార్గమని గౌని ఐలయ్య అన్నారు. కామ్రేడ్ పైలా వాసుదేవరావు వర్ధంతి సందర్భంగా బయ్యారం గడ్డం వెంకట్రామయ్య విజ్ఞాన కేంద్రంలో ఆయన చిత్ర పటానికి పుష్పాలతో నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఐలయ్య ప్రసంగిస్తూ ఆయన ఉన్నత ఉద్యోగమైన ఉపాధ్యాయ వృత్తిని 1968 నాటికే వదులుకొని ఆదివాసి గిరిజనులను చైతన్యవంతం చేసి విప్లవోద్యమ అగ్ర నాయకుడిగా ఎదిగాడని అన్నారు.కామ్రేడ్ పైలా వాసుదేవరరావు నిరాడంబర జీవితం,సిద్ధాంతనిబద్ధత,జీవితాంతం ఆదివాసీ గిరిజనుల కోసం అజ్ఞాత యోధుడిగా పోరాడిన ఆయన జీవితాన్ని ,సిద్ధాంతం పోరాటస్ఫూర్తిని ఆదర్శవంతంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.శ్రీకాకుళ గిరిజన రైతాంగ సాయుధపోరాటం ఉవ్వెత్తున సాగి అసమాన త్యాగాలను నమోదుచేసిందని,వెంపటాపు సత్యం, ఆదిభట్ల కైలాసం, తామాడ గణపతి,పంచాది క్రిష్ణమూర్తి, పాణిగ్రాహి,చినబాబు లాంటి అనేక మందిని రాజ్యం కర్కశంగా హత్య చేసిన తర్వాత శ్రీకాకుళ పోరాట బాధ్యతను పైలా తన భుజాలపై వేసుకొని ముందుకు తీసుకు పోయాడని,ఆఉద్యమం తీవ్ర అణిచివేతకు గురై కోలుకోలేని నష్టాలకు గురైనప్పుడు ఆఉద్యమాన్ని

నిలబెట్టుకోవటానికి ఆంధ్రప్రదేశ్ విప్లవకారుల కమిటీతో చర్చలు జరిపి అందులో ఐక్యమయ్యాడని అన్నారు. శ్రీకాకుళ పోరాట స్ఫూర్తితో కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డితో కలిసి గోదావరిలోయలో ప్రతిఘటనా పోరాటాన్ని నిర్మించటంలో ప్రధాన పాత్ర పోషించాడని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రగతి శీల యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తుడుం వీరభద్రం,పిడిఎస్యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నేతకాని రాకేశ్,మాజీ సొసైటీ చైర్మన్ రామగిరి బిక్షం, పార్టీ గ్రామ నాయకులు ఊకె శేషు,జెరిపోతుల బుచ్చయ్య, మహేశ్,కొదుమూరి నాగేశ్వరరావు, ఎనుగుల మురళీ, వీరబోయిన ఐలయ్య,రెడ్డిమల్ల విశ్వనాధం తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

– ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు చెప్పిన మహేందర్ గౌడ్

యాదాద్రి భువనగిరి / రాజాపేట, ఏప్రిల్ వుదయం ప్రతినిధి : రాజపేట మండల కేంద్రంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు గురువారం రాజపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేందర్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జ్యోతిరావు పూలే చిత్ర పటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఆనాడు వారు సంఘ సేవకులుగా ముఖ్యంగా బీసీలను ఎస్సీలను ఎస్టీలను మైనార్టీలను అణగారిన కులాలను చైతన్యపరిచినారన్నారు. ముఖ్యంగా యువత వారి అడుగుజాడల్లో మనమందరము నడవవలసిన బాధ్యత మనపై ఉన్నదని ఈ సందర్భంగా గుర్తు చేసినారు మండల గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు. అంతక ముందు ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అలాగే బాలాజీ తో పండుగల పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి బలరాం నాయక్ గెలుపే లక్ష్యంగా పని చేయాలి

బయ్యారం(వుదయం ప్రతినిధి)ఏప్రిల్ 11: మే 13 న జరిగే పార్లమెంట్ ఎన్నికలో మహబూబాబాద్ పార్లమెంట్ నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మాజీ కేంద్ర మంత్రి పోరిక బలరాం నాయక్ గెలుపుకొరకు మహ–బాద్ పార్లమెంటు ఎన్నికల ఇంచార్జి రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఇల్లందు శాసన సభ్యులు కోరం కనకయ్య ఆదేశం ప్రకారం బయ్యారం మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో మండలంలోనీ ఉప్పలపాడు ఉమ్మడి జీపీ బాలజీపేట,ఉమ్మడి గ్రామపంచాయతీలలో ముఖ్య కార్యకర్తలతో సమావేశమై గడిసిన అసెంబ్లీ ఎన్నికలో ప్రతీ కార్యకర్త ఎంతో కష్టపడి పనిచేసారు.ఆ ఎన్నికలలో ఏ బూతులొ ఏ పార్టీ అభ్యర్థి కీ ఎన్ని ఓట్లు వచ్చాయి.అప్పటి పరిస్థితి లో ప్రజలు పలు రకాలుగా అలోచించి ఎవరికీ నచ్చినట్టు గా ఓటు వేశారని. ఫలితాలు వచ్చిన తరువాత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరిగింది.ముఖ్యగా ఇల్లందు నుండి కాంగ్రెస్ అభ్యర్థి కోరం కనకయ్య 57వేల మెజారిటీ తో పాటు మొదటి సారి ప్రభుత్వం ఏర్పాటు చేసిన పార్టీ అభ్యర్థి గెలువడం ఇల్లందులో ఇదే మొదటి సారి కావడం విశేషం.అభివృద్ధి లో వెనుక పడిన మన ప్రాంతాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రవేశపెట్టిన పలు సంక్షేమ కార్యక్రమాలు ప్రజల వద్దకు తీసుకెళ్ళి అభివృద్ధి లో ముందువరుసలో ఉంచాలి,అంటే ఎమ్మెల్యేతో పాటు ఎంపీ తోడు ఉంటే మనం కోరుకున్న అభివృద్ధి సాధ్యం అవుతుంది,కనుక ప్రజలకు పై విషయాలు తెలియజేసి అసెంబ్లీ ఎన్నికలో ఇతర పార్టీలకు వేసిన ఓటర్స్ కూడా. మన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ చేతి గుర్తు పైన ఓటు వేసేవిదంగా ఓటర్లను కలిసి ఓటును అభ్యర్థిచాలని నాయకులను, కార్యకర్తలను కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో బయ్యారం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కంబాల ముసలయ్య,బయ్యారం సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి,మాజీ వైస్ ఎంపీపి,మాజీ మండల అధ్యక్షుడు సొసైటీ డైరెక్టర్ వేల్పుల శ్రీనివాస్,జిల్లా కార్యదర్శి ముల్కురి వీరరెడ్డి,జిల్లా ఎస్టీ సెల్ నాయకులు బానోత్ రాము నాయక్, బయ్యారం పట్టణ అధ్యక్షులు నాయిని శ్రీనివాస్ రెడ్డి మండల ఉపాధ్యక్షులు కోడి వీరన్న,ఇర్సులాపురం ఎంపీటీసీ ఏనుగుల రాకేష్,ఉప్పలపాడు గ్రామాశాఖ అధ్యక్షులు గాడుదుల కేతమల్లు,బాలజీపేట గ్రామశాఖ అధ్యక్షులు కోడి శ్రీనివాస్, బయ్యారం మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జన్నారంలో ఘనంగా పూలే జయంతి వేడుకలు

జన్నారం,ఏప్రిల్ 11(వుదయం ప్రతినిధి) మండల కేంద్రంలో మహాత్మా జ్యోతిబా పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.గురువారం రోజున జ్యోతిబా పూలే జయంతి పురస్కరించుకొని మండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద మండల అంబేద్కర్ సంఘ అధ్యక్షుడు భరత్ కుమార్, మండల బీసీ సంఘం అధ్యక్షుడు కానుగంటి లక్ష్మణ్ వర్మ పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా లక్ష్మణ్ వర్మ మాట్లాడుతూ బీసీలు అందరూ ఐక్యతగా ఉండి,చైతన్య పరచడములో బీసీ నాయకులు ముందుకు రావాలని బీసి కులాల మధ్య ఐక్యత సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ కులాల ఉద్యమ పోరాట సంఘం కరీంనగర్ జోన్ కన్వీనర్ కే ఏ నరసింహులు, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కన్వీనర్ కోడూరు చంద్రయ్య,కో కన్వీనర్ శ్రీరాముల గంగాధర్,మున్నూరు కాపు సంఘం సీనియర్ నాయకుడు గోపి సత్యనారాయణ, మండల గౌడ సంఘం అధ్యక్షుడు మూల భాస్కర్ గౌడ్,పద్మశాలి సంఘం మండల అధ్యక్షుడు చెట్టుపల్లి గంగయ్య,ముదిరాజ్ సంఘం మండల ఉపాధ్యక్షుడు ఐలవేణి రవి,మాజీ మండల ఉపాధ్యక్షుడు

బోర్లకుంట ప్రభుదాస్, దళిత సంఘం నాయకుడు గడ్డం శ్రీనివాస్,కాంగ్రెస్ నాయకుడు మందపల్లి ఇందయ్య,పొనకల్ మాజీ గ్రామ వార్డు సభ్యుడు దుమాల రమేష్, మండలం కుమ్మర సంఘం అధ్యక్షుడు ఎగిడి భూమన్న,పురగిరి క్షత్రియ పెరిక సంఘం యువ నాయకుడు పేరం మహేందర్,యాదవ సంఘం మండలం నాయకుడు జక్కుల తిరుపతి,తాళ్లపెల్లి రాజేశ్వర్,మహేంద్ర సంఘం నాయకుడు సులువ జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

పార్లమెంటు ఎన్నికల సందర్భంగా నాయకులకు అవగాహన. పోలింగ్ బూతుల పరిశీలన.

దుగ్గొండి సిఐ రాజగోపాల్.

ఖానాపురం ఏప్రిల్ 11 వుదయం ప్రతినిధి: పార్లమెంటు ఎన్నికల సందర్భంగా మండలంలోని అశోక్ నగర్ గ్రామంలోని ఎన్నికల పోలింగ్ బూతులను దుగ్గొండి సిఐ రాజగోపాలు, స్థానిక ఎస్ఐ రఘుపతి పరిశీలించి అనంతరం గ్రామంలోని వివిధ పార్టీల నాయకులకు పార్లమెంటు ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ముందస్తుగా గ్రామస్తులకు నాయకులకు సీఐ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు రైస్ మిల్లర్స్ ఇరుకు కోటేశ్వర్ రావు, చింతకింది తిరుపతి, రామసహాయం ఉపేందర్ రెడ్డి, ముంజల సాయిలు, ఏల్ది శ్రీనివాస్, ముంజాల రమేష్, బండి వెంకన్న, అశోక్ తోపాటు పోలీస్ సిబ్బంది మహేందర్, సుమన్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

రంజాన్ వేడుకల్లో కాంగ్రెస్ నాయకులు సుంకి రెడ్డి రాఘవేందర్ రెడ్డ

వెల్దండ ఏప్రిల్ 11 వు ద యం (ప్రతినిధి) నియోజకవర్గంలోని ఆయా మండలాల్లో గురువారం నిర్వహించిన రంజాన్ వేడుకల్లో ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ కాంగ్రెస్ నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి పాల్గొని ముస్లిం సోదరులకు అలై బలై ఇచ్చి ఈద్ ముబారక్ తెలిపారు వెల్దండ మండల కేంద్రంలోని మైనార్టీ నాయకులు రషీద్ స్వగృహంలో ఏర్పాటుచేసిన తేనేటి విందులో పాల్గొన్నారు అనంతరం రాఘవేందర్ రెడ్డి కి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు ఐక్యత ఫౌండేషన్ సభ్యులు రమేష్ నాయక్, కొండల్ యాదవ్,, పంతుల నాయక్, మల్లయ్య, రాహుల్, మహేష్, తోపాటు పలువురు పాల్గొన్నారు.

ఘనంగా ఈద్ పండుగ వేడుకలు

– ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న ముస్లిం సోదరులు

నిర్మల్ జిల్లా తానూర్ మండలం ఏప్రిల్ 11 (వుదయం విలేఖరి) మండల కేంద్రమైన తానూర్ తో పాటు కోలూర్,జౌల(బి) మొగిలి ,ఎల్వి, నందిగాం,దహగాం గ్రామాలలో బుధవారం ఈద్ పండుగను ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు,ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లోని ఈద్గా,మసీదుల్లో అధిక సంఖ్యలో ముస్లిం సోదరులు చెరుకుని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు,అనంతరం ఒకరికొకరు ఆలింగనం చేసుకుని పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు,ఈ సందర్భంగా పలువురు ముస్లిం మత పెద్దలు మాట్లాడుతూ ప్రేమ,సోదర భావం,శాంతికి చిహ్నమే రంజాన్ పర్వదినమని వివరించారు,30 రోజులపాటు కఠోర ఉపవాస దీక్షల్లో ఉండి అల్లా అనుగ్రహం పొందుతారని తెలిపారు,అల్లా చల్లని దీవెనలతో చక్కగా వర్షాలు కురిసి, పంటలు సమృద్ధిగా పండి, ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు,ఈ పండుగ పర్వదినంతో గ్రామాల్లో ఎక్కడ చూసినా ఈద్ పండుగ శోభ సంతరించుకుంది,ఈ కార్యక్రమంలో ఆయా మసీదుల ఇమామ్ లు,మత పెద్దలు,ముస్లిం సోదరులు, యువకులు,తదితరులు, పాల్గొన్నారు..

ఘనంగా రంజాన్

శాయంపేట : మార్చి 11 (వుదయం ప్రతినిధి) మండల వ్యాప్తంగా రంజాన్ పండుగను ముస్లింలు గురువారం ఘనంగా జరుపుకున్నారు. ఉదయం నూతన వస్త్రాలు ధరించి ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం కుటుంబ సభ్యులకు బంధుమిత్రులకు శుభాకాంక్షలు తెలుపుకొని ఈద్ ముబారక్ అని చెప్పుకుంటూ అలింగనం చేసుకున్నారు.